Property No.4: EMT of Residential flat no. 503, 5th floor, admeasuring 1113 SFT of Plinth area (including common areas) of the residential complex named as Tycoon (Kolan Group), with undivided share of land of 38 Syd constructed on open land bearing Tycoon (Kolan Group), Plot no. 32, 33, 34 & 35, Sy Nos. 63,63A/AA, 64, 64/E, 71, 71/AA, 105, 105/A/AA, 106, 106/A/AA under Ward no. 4, Block no. 9, GHMC,Bagh Hayathnagar Village & Hayathnagar Revenue Mandal, R. R. District NORTH : Lift and Open to Sky.,SOUTH : Open to Sky.,EAST :Open to Sky.,WEST :6'-6" Wide Corridor and Flat No.504.

RESERVE PRICE : Rs.42,00,000/- BID MULTIPLES : Rs.1,00,000/- EMD : Rs.4,20,000/

The sale is subject to outcome of the SA. No 444/2023, SA. No 439/2024, SA. No 420/2024 & SA 600/2025, pending in DRT Hyderabad.


The Properties can be inspected (Date &Time) 30-11-2026 Between 11.00 A.M to 5.00 P.M
Mode of Auction: E-Auction , Details of Auction Service Provider: M/s PSB Alliance (BAANKNET)
(Contact No. 7046612345/6354910172 / 8291220220 / 9892219848 / 8160205051.
Email: support.BAANKNET@psballiance.com./ support.ebkray@procure247.com)" Website: https://baanknet.com/

The above-mentioned balance sale price (other than EMD amount) should be remitted by the successful bidder through **RTGS/NEFT to Account No. 209272434** of Canara Bank, Stressed Assets Management Branch,Secunderabad **IFSC Code: CNRB0007619.** All charges for conveyance, stamp duty and registration, GST etc., as applicable shall be borne by the successful bidder only.

However, the intended bidders are required to make independent enquiries regarding encumbrances, title of the properties, claims/rights/dues affecting the properties prior to submitting the bid. **For detailed terms and conditions of the sale please refer the link "E-Auction" provided in Canara Bank's website (www.canarabank.com) or may contact Mr.M.Yadaiah, Chief Manager, SAM Branch, Secunderabad. Ph. No. 9441931818 during office hours on any working day.**

Date: 10.11.2026, PLACE: Secunderabad **SD/- AUTHORISED OFFICER,CANARA BANK.**

PUBLIC NOTICE



JAMMULA NAGRAJU
ADDRESS - H NO. 2-15-69, UPPAL, BIRAPPAGADDA, HYDERABAD, TELANGANA PIN NO – 500039, MOBILE NO - 9704592643, 9010161696.

NOTICE IS HEREBY GIVEN to the General Public, Customers, Doctors, Suppliers, Distributors, Dealers, Banks and Government Authorities, on behalf of and under instructions from Our Client:

WAYONEXT PHARMACEUTICAL PRIVATE LIMITED COMAPNY, hereinafter referred to as **"Our Client** is engaged in the business of, supplying, trading of medicines. **Mr. JAMMULA NAGRAJU,** an employee of Our Client, working as **Area Business Manager** in the Hyderabad Telangana Division. While continuing in our Client's employment, he is operating a concern named **"MAYONEXT PHARMACEUTICAL COMPANY LIMITED"** hereinafter the **"Said Concern"**. The **"Said Concern"** has not a branch, unit, division, associate or dealer of Our Client. The **"Said Concern"** approached to our Doctors, Suppliers, Distributors, Dealers, amounts to Division of Our Client, tried to grab the benefits from the market by using as division of Our Client for this kind of acts the **"Said Concern"** is liable to constitute infringement and a breach of the duty of good faith and fidelity owed by an employee to his employer. Our Client is fully aware of these activities and has taken action against the **"Said Concern"** but still the **"Said Concern"** promotes his medicine in market with the use of as a Division of Our Client which is totally fake and it is a fraud, Mischief by the **"Said Concern"**. Our Client will not be responsible for any transaction, supply, payment, liability, dispute arising from dealings with the **"Said Concern"** and quality of medicines, any issues relating to medicine of **"Said Concern"**. The **"Said Concern"** is taking the advantage of reputation and goodwill of Our Client in market to sell his product to Doctors, Suppliers, Distributors, etc. as a Division of Our Client which is unlawful and unethical in market. All persons are hereby **cautioned not to deal** with the **"Said Concern"** under the belief that it is Division of Our Client. Any person doing so shall do so entirely at his own risk, cost and consequences, and Our Client shall not be liable in any manner. Our Client reserves the right to initiate appropriate **civil and criminal proceedings,** disciplinary action against the employee, against the **"Said Concern", Mr. Jammula Nagraju,** and all persons acting in concert with them. Any person having any information or dealings relating to the above may contact the undersigned within **[7/15] days** of this notice.

Place: Hyderabad (Telangana)
Sd/-
Adv. SAROJ SHARMA
Wayonext Pharmaceutical Company Limited

ఓపిఎస్ సాధన కోసం సామూహిక సెలవు



మన తెలంగాణ/బొంరాస్ పేట్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోంరాస్ పేట్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పాఠశాల ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పత్రాన్ని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ సిపిఎస్ వల్ల కలుగుతున్న నష్టాలు బాధలను ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కాశయ్య వివరించడం జరిగింది. సిపిఎస్ ను రద్దు చేయాలని వారు కోరా రు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్)వికారాబాద్ జిల్లా శాఖ గౌ రవ అధ్యక్షులు బాకారం మల్లయ్య సంపూర్ణ సంఘీభావాన్ని మద్దతును తెలపా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు పిఆర్టియు,యుటిఎఫ్ సంఘాల బాధ్యులు మద్దతు, సంఘీభావం తెలపడం జరిగింది. ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ స్టాఫ్,మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అధ్వానంగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్

- మార్కెట్‌లో మహిళా రైతులకు టాయిలెట్ల కష్టాలు

మన తెలంగాణ/ఇబ్రహీంపట్నం: రంగారెడ్డి జిల్లాకు తలమానికంగా మారిన ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్‌లో కనీస సౌకర్యాలు లేక మహిళా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్ ప్రాంగణంలో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం అందుబాటులో లేక పురుషులు సైతం బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ తదితర మండలాల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి రైతులు రోజూ వందల సంఖ్యలో మార్కెట్‌కు వస్తున్నారు. వారు పండించిన కూరగాయలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. అయితే, కనీస సౌకర్యాలు లేక మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మార్కెట్‌లో రెండు మూడు చోట్ల తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేసినా, నీరు లేక అవి నిరుపయోగంగా మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వ్యాపారుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లు, తాగునీటి నల్లాలు ప్రస్తుతం అలంకారప్రాయంగా మారాయని రైతులు చెబుతున్నారు.



పేరుకే పెద్ద మార్కెట్.. సమస్యలు ఎన్నో

ఆరు నెలలు కష్టపడి పండించిన పంటలను ఇబ్రహీంపట్నం మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయించిన తర్వాత కనీసం తాగడానికి గుక్కెడు నీరు కూడా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఓ మహిళా రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మల విసర్జన చేయడానికి మార్కెట్ ఆవరణలో సౌకర్యం లేక ఎక్కడికి వెళ్లాలో అర్థం కావడం లేదని ఆమె వాపోయారు. మార్కెట్ ఆవరణలో మరుగుదొడ్లు, నీటి కుళాయిలు ఏర్పాటు చేసి రైతులకు వసతులు కల్పించాలని కోరారు.


లక్షల్లో ఆదాయం.. కనీస వసతులు లేవు

ఇబ్రహీంపట్నం మార్కెట్‌కు ప్రతిరోజూ లక్షల్లో ఆదాయం వస్తున్నప్పటికీ రైతులకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సుమారు 30–40 కిలోమీటర్ల దూరం నుంచి కూరగాయలు విక్రయించడానికి వచ్చే రైతులకు టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం లేకపోవడంతో బయట కొనుక్కొని రావాల్సి వస్తోందని వారు అంటున్నారు.

మంగళ, బుధవారాల్లో నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తాం

ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. మార్కెట్‌లో మూతపడిన మరుగుదొడ్లను తక్షణమే బాగు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఉచిత మినరల్ వాటర్ ఏర్పాటు చేసి రైతులకు తాగునీటి సౌకర్యం కల్పించామని, వాటిని పునరుద్ధరిస్తామని చెప్పారు. రైతులు తీసుకొచ్చిన కూరగాయలు కూలిపోయిన వాటిని తొలగించి, రోజూ పరిశుభ్రతను కాపాడేందుకు పారిశుద్ధ్య కార్మికులను నియమించి శుభ్రం చేయిస్తామని తెలిపారు. రాత్రిపూట చీకటిగా మారుతున్నందున వీధి దీపాలు ఏర్పాటు చేసేలా కమిషనర్‌కు తెలియజేస్తామని పేర్కొన్నారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని సంతోష్ కుమార్ తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. అందుకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు.





ఫారం-G

పాంగియా ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం.

టెక్స్‌టైల్స్ మరియు ఫ్యాబ్రిక్ ఉత్పత్తి రంగంలో పనిచేస్తోంది

చిరునామా: 7వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003, ఇండియా.

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016లోని రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

క్ర.సం.	సంబంధిత వివరములు	
1	PAN & CIN / LLP No. లతో పాటు కార్పొరేట్ డెటార్ యొక్క పేరు	పాంగియా ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN/LLP No.: U17121TG2007PTC054183 PAN No.: AAECP9171G
2	రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా	సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003, ఇండియా.
3	వెబ్‌సైట్ యొక్క URL	
4	ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటు చేసిన ప్రదేశం వివరములు	స్థిరాస్తులు లేవు, నగదు మాత్రమే అందుబాటులో ఉంది
5	ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క స్థాపిత సామర్థ్యం	లేదు
6	గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం	లేదు
7	ఉద్యోగులు/పనివారల సంఖ్య	లేదు
8	గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్లు (షెడ్యూల్స్‌తో) పాటు తదుపరి వివరములు రుణదాతల జాబితా URL వద్ద లభ్యత	https://1drv.ms/f/c/99066b0b2ea6a33b/lgDbgM8gK DqTT5rspCOl8hpTAfCo3usQgZ3PJC45tRHMdrw?e =Gfslgr
9	కోడ్‌లోని సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హత URL వద్ద లభించును	https://1drv.ms/b/c/99066b0b2ea6a33 b/IQDdk08uGpl5RKBqZNT46igMAa9Hq ssl51_0jZA4uBQkdoU?e=dai1u0
10	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేదీ	02-12-2026
11	దివాళాతీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేదీ	12-12-2026
12	ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	17-12-2026
13	దివాళాతీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	27-12-2026
14	దివాళాతీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్రణాళికల కొరకు అభ్యర్థన మరియు ఎవాల్యుయేషన్ మ్యాట్రిక్స్, ఇన్ఫర్మేషన్ మెమోరాండం జారీ తేదీ	01-01-2027
15	తీర్మాన ప్రణాళికల దాఖలు కొరకు ఆఖరి తేదీ	31-01-2027
16	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇ-మెయిల్ ఐడి	cirp_pangeafabrics@efficaxindia.com

సం/-
శ్రీ కాస్ప వేణు గోపాల్
మెస్సర్స్ పాంగియా ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ విషయములో రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI రిజిస్ట్రేషన్ నెం. : IBBI/IPA-001/IP-P 01661/2019-2020/12580
IBBI రిజిస్టర్డ్ చిరునామా: 201 వంశీ నివాస్, KPHB ఫేజ్ 5, మలేషియన్ టౌన్‌షిప్ వెనుక వైపు, కూకట్‌పల్లి, తెలంగాణ - 500072
IBBI రిజిస్టర్డ్ ఇమెయిల్ ఐడి: kaspavenugopal@gmail.com
సంప్రదింపుల చిరునామా: 7/2/1735 & 1813, నాలుగవ అంతస్తు, శ్రీ సాయి యోగితా నిలయం, ప్లాట్ నెం. 4, రోడ్ నెం. 1, చెక్ కాలనీ, సనత్ నగర్, హైదరాబాద్ 500018
తేదీ: 16.11.2026 AFA చెల్లుబాటు అయ్యే తేదీ: 30-06-2027
ప్రదేశము: హైదరాబాద్ (పాంగియా ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు)

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

ఎస్ఐఆర్‌పై పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



మన తెలంగాణ/వికారాబాద్: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర పునఃపరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పునఃపరిశీలనకు సంబంధించిన విధివిధానాలు, చేపట్టాల్సిన చర్యలు, ఓటర్ల పేర్లు, వివరాల్లో మార్పులు, చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై చర్చించారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేదా ఇతర వివరాలకు సంబంధించి ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే నిర్ణీత ప్రక్రియ ద్వారా తెలియజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు దక్కేలా చూడటంతో పాటు, ఓటర్ల జాబితాను సక్రమంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా మార్పులు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఇంకా ఏవైనా మార్పులు, చేర్పులు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ హాలి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి

కలెక్టర్ కార్యాలయాల వద్ద దీక్ష



మన తెలంగాణ/బొంరాస్ పేట్ : రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సిపిఎస్ విధానంను రద్దు చేసి ఓపిఎస్ విధానమును అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వానికి సూచించారు. తమ డిమాండ్ల సాధన కోసం మంగళవారం నాడు సామూహిక సెలవు పెట్టి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.సిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు దీక్ష చేయడం జరుగుతుందని మంగళవారం సెలవు కోరుతూ మండల తహసీల్దార్ పద్మావతి కి ఉద్యోగులు వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ చాంద్ పాషా,ఆర్ ఐ శిరీష,శ్రీకాంత్, జిపిఓలు రాజు, శ్రీకాంత్,శ్రీనివాస్, సాయిలు, శ్రీకాంత్, వెంకటయ్య, వెంకట్ రాములు, సర్వేయర్ మహేష్,ఉద్యోగ సంఘాల నాయకులు, పాల్గొన్నారు.

వరి గడ్డి కాల్చొద్దు: వ్యవసాయ అధికారిణి

పశుగ్రాసం, ఎరువుల తయారీకి వాడండి

మన తెలంగాణ/మొయినాబాద్: వరి కోతల అనంతరం పొలాల్లో మిగిలే గడ్డిని కాల్చకుండా భద్రపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి పి. అనురాధ రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మొయినాబాద్ రైతు వేదికలో ఆమె మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం, వాతావరణ పరిస్థితుల అనిశ్చితి నేపథ్యంలో భవిష్యత్తులో పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. వరి గడ్డిని పశువుల మేతగా, కంపోస్ట్ ఎరువుల తయారీకి, మల్చింగ్‌గా, పుట్టగొడుగుల సాగులో వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం తగ్గడంతోపాటు మిత్ర సూక్ష్మ జీవులు నశిస్తాయని వివరించారు. నత్రజని, భాస్వరం, పొటాష్ వంటి పోషకాలు కూడా నష్టపోతాయని తెలిపారు. అంతేకాకుండా గడ్డి కాల్చడం వల్ల వాయు కాలుష్యం పెరిగి ప్రజలకు శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు వరి గడ్డిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



ఫారం-G

సూర్యజ్యోతి ఇన్ఫోటెక్ లిమిటెడ్ కొరకు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం.

సాఫ్ట్‌వేర్ పబ్లిషింగ్, కన్సల్టెన్సీ మరియు సరఫరా రంగంలో పనిచేస్తోంది

చిరునామా: సూర్యటవర్స్ 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003.

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా (కార్పొరేట్ వ్యక్తులకు దివాలా తీర్మాన ప్రక్రియ) రెగ్యులేషన్స్ 2016లోని రెగ్యులేషన్ 36ఎ (1) క్రింద)

క్ర.సం.	సంబంధిత వివరములు	
1.	PAN & CIN / LLP No. లతో పాటు కార్పొరేట్ డెటార్ యొక్క పేరు	సూర్యజ్యోతి ఇన్ఫోటెక్ లిమిటెడ్ CIN: U72200TG2000PLC033891 PAN: AAECS6875J
2.	రిజిష్టర్డ్ కార్యాలయ చిరునామా	సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003.
4.	ప్రధానమైన ఫిక్స్‌డ్ ఆస్తులను ఏర్పాటు చేసిన ప్రదేశం వివరములు	సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్, తెలంగాణ - 500003.
5.	ప్రధాన ఉత్పత్తులు/సేవల యొక్క స్థాపిత సామర్థ్యం	లేదు
6.	గడిచిన ఆర్థిక సంవత్సరంలో ప్రధాన ఉత్పత్తులు/సేవల అమ్మకపు విలువ మరియు పరిమాణం	లేదు
7.	ఉద్యోగులు/పనివారల సంఖ్య	లేదు
8.	గడిచిన రెండు సంవత్సరాలలో ఆర్థిక స్టేట్‌మెంట్లు (షెడ్యూల్స్‌తో) పాటు తదుపరి వివరములు రుణదాతల జాబితా URL వద్ద లభ్యత	https://1drv.ms/f/c/99066b0b2ea6a33b/IgAMGKw xBWDoTYqTaTF1bLAf06dDO0dHouDbkJ9nWX ass?e=1j8wqa
9.	కోడ్‌లోని సెక్షన్ 25(2)(హెచ్) క్రింద తీర్మాన దరఖాస్తుదారుల కొరకు అర్హత URL వద్ద లభించును	https://1drv.ms/b/c/99066b0b2ea6a33b/IQCZ7_L MU4CsTo7_X6RNpfCGAfYDmUjJcGBb6FYvjKTy RY4?e=wdkrus
10.	ఆసక్తి వ్యక్తీకరణ స్వీకరణ కొరకు ఆఖరు తేదీ	02-12-2026
11.	దివాళాతీర్మాన దరఖాస్తుదారుల ముందస్తు జాబితా జారీ చేసిన తేదీ	12-12-2026
12.	ముందస్తు జాబితాలో ఏవైనా అభ్యంతరములను దాఖలు చేయుటకు ఆఖరు తేదీ	17-12-2026
13.	దివాళాతీర్మాన దరఖాస్తుదారుల తుది జాబితా జారీ తేదీ	27-12-2026
14.	దివాళాతీర్మాన దరఖాస్తుదారులకు తీర్మాన ప్రణాళికల కొరకు అభ్యర్థన మరియు ఎవాల్యుయేషన్ మ్యాట్రిక్స్, ఇన్ఫర్మేషన్ మెమోరాండం జారీ తేదీ	01-01-2027
15.	తీర్మాన ప్రణాళికల దాఖలు కొరకు ఆఖరి తేదీ	31-01-2027
16.	ఆసక్తి వ్యక్తీకరణ దాఖలుకు ప్రాసెస్ ఇ-మెయిల్ ఐడి	cirp_suryajyotiinfotech@efficaxindia.com

సం/-
శ్రీ కాస్ప వేణు గోపాల్
మెస్సర్స్ సూర్యజ్యోతి ఇన్ఫోటెక్ లిమిటెడ్ విషయములో రిజల్యూషన్ ప్రొఫెషనల్
IBBI రిజిస్ట్రేషన్ నెం. : IBBI/IPA-001/IP-P 01661/2019-2020/12580
IBBI రిజిస్టర్డ్ చిరునామా: 201 వంశీ నివాస్, KPHB ఫేజ్ 5, మలేషియన్ టౌన్‌షిప్ వెనుక వైపు, కూకట్‌పల్లి, తెలంగాణ - 500072
IBBI రిజిస్టర్డ్ ఇమెయిల్ ఐడి: kaspavenugopal@gmail.com
సంప్రదింపుల చిరునామా: 7/2/1735 & 1813, నాలుగవ అంతస్తు, శ్రీ సాయి యోగితా నిలయం, ప్లాట్ నెం. 4, రోడ్ నెం. 1, చెక్ కాలనీ, సనత్ నగర్, హైదరాబాద్ 500018
తేదీ: 16.11.2026
ప్రదేశము: హైదరాబాద్
AFA చెల్లుబాటు అయ్యే తేదీ: 30-06-2027

इण्डियन ओवरसीज़ बैंक Indian Overseas Bank

మారేడ్‌పల్లి 1033
1వ అంతస్తు, ప్లాట్ నం. 48, సర్వసుఖి కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, హైదరాబాద్ - 500026

రుణగ్రహీతలు/ తనఖాదారులు/హామీదారులకు డిమాండ్ నోటీస్
SARFAESI Act, 2002లోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (2) క్రింద

దిగువ వారికి: రుణగ్రహీత : శ్రీ దాసబోయిన సత్యనారాయణ తండ్రి శ్రీ డి. బాల నర్సయ్య (రుణగ్రహీత & తనఖాదారు), శాశ్వత చిరునామా: ప్లాట్ నెం.07/పార్ట్ (సౌత్ పార్ట్), సర్వే నెం 427, బీరప్ప కాలనీ, రాంపల్లి గ్రామం, నాగారం కింద, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ. కమ్యూనికేషన్/ఆఫీస్ చిరునామా: 2-48/1, దత్తాయిపల్లి, తుర్కపల్లి మండలం, యాదాద్రి, యాదగిరిగుట్ట, తెలంగాణ- 508286, హామీదారు: శ్రీమతి దాసబోయిన సరిత భర్త శ్రీ దాసబోయిన సత్యనారాయణ, శాశ్వత చిరునామా: ప్లాట్ నెం.07/పార్ట్ (దక్షిణ భాగం), సర్వే నెం 427, బీరప్ప కాలనీ, నాగారం కింద రాంపల్లి గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ. కమ్యూనికేషన్ చిరునామా: 2-48/1, దత్తాయిపల్లి, తుర్కపల్లి మండలం, యాదాద్రి, యాదగిరిగుట్ట, తెలంగాణ-508286. కమ్యూనికేషన్/కార్యాలయ చిరునామా: 2-48/1, దత్తాయిపల్లి, తుర్కపల్లి మండలం, యాదాద్రి, యాదగిరిగుట్ట, తెలంగాణ-508286

డియర్ సర్/మేడమ్,

రిఫరెన్స్: ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు - మారేడ్‌పల్లి బ్రాంచ్ వద్ద మీ రుణ సదుపాయములకు సంబంధించి

1. పేరు పైన తెలిపిన రుణగ్రహీతలు మా బ్యాంకు నుండి క్రిందే తెలిపిన రుణ సదుపాయములను మా మారేడ్‌పల్లి బ్రాంచ్ నుండి పొందియున్నారు.

రుణ సదుపాయముల వివరములు, రావలసిన బకాయిలు ఈ క్రింది విధముగా ఉన్నవి :

సదుపాయ స్వభావము	పరిమితి రూ.	వడ్డీ రేట్లు (గడువు మీరిన వడ్డీతో సహా) & వాయిదాలు	చివరగా వడ్డీ డెబిట్ అయిన తేదీ	* 15.11.2026 నాటికి మొత్తం బకాయిలు (రూ.లలో)
శుభగృహ స్కీమ్ క్రింద హౌసింగ్ లోన్ రుణం A/c.No. 103303464000049	Rs. 20,00,000/-	ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ ప్లస్ 0.20% గ్రేడ్ అనగా పాటుకు 8.55% (ప్రస్తుతం) ప్లస్ 2% గడువు మీరిన వడ్డీ	15.11.2026	Rs. 19,07,717.66

• ఒప్పంద రేట్లు / వాయిదాల ప్రకారం పైన తెలిపిన తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీతో చెల్లించవలెను.

రుణగ్రహీత క్ర.సం.2 క్రింద రిఫర్ చేయబడిన పైన తెలిపిన హామీదారులు శ్రీమతి దాసబోయిన సరిత భర్త శ్రీ దాసబోయిన సత్యనారాయణ, 15.11.2019 గల హామీని అమలు చేసారు మరియు దాని ద్వారా అంగీకరించిన వడ్డీ, ఛార్జీలు మరియైన వాటితో పాటు రూ. 20,00,000/- మొత్తం క్రెడిట్ పరిమితుల కొరకు రుణగ్రహీతచే ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ కు డిమాండ్ చేసిన అన్ని మొత్తాలు చెల్లించుటకు మరియు అప్పుడు ఉన్న మరియు అనంతరం చెల్లించవలసిన లేదా ఖర్చు అయిన మరియు లైయబిలిటీలను చెల్లించుటకు హామీ కలపించారు.

రుణగ్రహీత శ్రీ దాసబోయిన సత్యనారాయణ తండ్రి డి. బాల నర్సయ్య పేరున ఉన్న తనఖా ద్వారా దిగువ తెలిపిన ఆస్తిల ద్వారా రుణసదుపాయాల హామీ కలిపించినారు.

క్ర.సం. 2 క్రింద పేర్కొన్న హామీదారులు శ్రీమతి దాసబోయిన సరిత భర్త శ్రీ దాసబోయిన సత్యనారాయణ పైన తెలిపిన విధంగా రుణసదుపాయాల కొరకు వ్యక్తిగత హామీలు కల్పించినారు మీరు అమలు చేసిన వివిధ డాక్యుమెంట్ల ద్వారా పైన తెలిపిన కాలానుగత రుణాలను అక్నాలెడ్జ్ చేసారు.

2. పైన పేర్కొన్న రుణ సదుపాయాల కొరకు బ్యాంకు పేరున ఉన్న సెక్యూరిటీల వివరాలు :

సెక్యూరిటీ స్వభావం :	సెక్యూరిటీల వివరాలు :
1. తనఖా	తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామం, బీరప్ప కాలనీ వద్దగల సర్వే నం. 427, 762.0 చ.అ.ల.బిల్టప్ ఏరియాతో 100.0 చ.గ.లు లేదా 83.6 చ.మీ.ల. విస్తీర్ణం ప్లాట్ నం. 7, (దక్షిణ భాగం) పై గల నివాస ఇండిపెండెంట్ గృహము యావత్తు వద్ద గల ఆస్తి యొక్క రిజిస్టర్డ్ మెమోరాండం ద్వారా చట్టబద్ధమైన తనఖా, సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం. 7 భాగము, దక్షిణం: ప్లాట్ నం. 6, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: బి.ఎస్.టి కాలనీ యొక్క సర్వే నం. 428. సదరు ఆస్తి శ్రీ దాసబోయిన సత్యనారాయణ తండ్రి డి. బాల నర్సయ్య పేరున ఉన్నది.

3. పైన తెలిపిన రుణగ్రహీతలు ఒప్పంద నిబంధనల ప్రకారం అసలు/వడ్డీ చెల్లింపులలో విఫలమైనందున పర్యవసానముగా వారి రుణఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సూచనలు మరియు మార్గదర్శకాల ప్రకారం 13.11.2026న (ఎన్‌పిఏగా వర్గీకరించిన తేదీ) నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది. పలుమార్లు మీ ఖాతాను క్రమబద్ధీకరించవలసిందిగా కోరుతూ రిమైండర్లు పంపినప్పటికీ వడ్డీతో సహా గడువు మీరిన బకాయిలను చెల్లించుటలో విఫలమైనారు.

4. పైన తెలిపిన పేరు గల రుణగ్రహీతలైన మీరు పైన తెలిపిన వివిధ సెక్యూరిటీలపై పొందిన రుణ సదుపాయములకు సంబంధించి బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మీ ఖాతాను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించిన మీదట మీకు మేము ఇచ్చి ఉన్నాయి ఉపసంహరించుకుంటున్నాము. మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (2) క్రింద మీకు ఈ నోటీసు ఇవ్వడమైనది. బ్యాంకుకు చెందిన బకాయిలు మొత్తం అనగా పైన పేరా నెంబర్ 1లో వివరించిన విధంగా రూ.19,07,717.66/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఏడు వేల ఏడు వందల పదిహేడు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) ప్లస్ పైన తెలిపిన తేదీ నుండి అంగీకరించిన నెలవారీ వాయిదాలతో చక్ర వడ్డీతో 8.55% చొప్పున తదుపరి వడ్డీతో ప్లస్ అపరాధ వడ్డీ 2% తో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించమని మిమ్ములను కోరడమైనది.

5. రుణగ్రహీతల ద్వారా తీసుకున్న రుణ సదుపాయాల కోసం తిరిగి చెల్లించడానికి/ హామీకల్పించడానికి పైన తెలిపిన తనఖాదారులు/ హామీదారులు/ రుణగ్రహీతలు వారు అండర్ టేకింగ్ ఇవ్వడమైనది. మరియు పైన తెలిపిన సదరు రుణ సదుపాయాల హామీకి దిగువ ఇందులో తెలిపిన ఆస్తులను తనఖా కూడా పెట్టినారు. కాని రుణగ్రహీతలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తనఖాదారులు గ్యారంటీ నియమాల ప్రకారం మాకు చెల్లించుటకు బాధ్యులై ఉన్నారు. రుణ/రుణ సదుపాయాల ప్రకారం బ్యాంకుకు చెందిన బకాయిలు రూ.19,07,717.66/- (రూపాయలు పంతొమ్మిది లక్షల ఏడు వేల ఏడు వందల పదిహేడు మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) ప్లస్ అంగీకరించిన విధంగా నెలవారీ వాయిదాలతో 8.55% చక్ర వడ్డీ చొప్పున తదుపరి వడ్డీ ప్లస్ 2% అపరాధ వడ్డీ చెల్లించవలసియున్నది. మరియు శ్రీ దాసబోయిన సత్యనారాయణ తండ్రి డి. బాల నర్సయ్య మరియు శ్రీమతి దాసబోయిన సరిత భర్త శ్రీ దాసబోయిన సత్యనారాయణ గల వారు SARFAESI చట్టం క్రింద అమలు చేయదగిన నాన్ అగ్రి సెక్యూరిటీలను ఇచ్చిన తనఖాదారులు/ హామీదారులకు / వ్యతిరేకంగా గ్యారంటీ కోరుచున్నాము. మరియు ఈ నోటీసు తేదీ నుండి అరవై రోజులలోగా సదరు మొత్తాన్ని చెల్లించాల్సిందిగా మిమ్ములను కోరడమైనది.

6. SARFAESI చట్టం క్రింద అమలు చేయదగిన నాన్ అగ్రి సెక్యూరిటీలను ఇచ్చిన రుణగ్రహీతలు మరియు తనఖాదారులు అయిన శ్రీ దాసబోయిన సత్యనారాయణ తండ్రి డి. బాల నర్సయ్య ఈ నోటీసు ద్వారా తెలియజేయుచున్నమేమనగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లింపు తేదీ వరకు వడ్డీ మరియు ఛార్జీలు వగైరాలతో పూర్తిగా చెల్లించడములో విఫలమైతే మేము సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) క్రింద మాకు సంక్రమించిన అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించు కుంటాము.

7. రుణగ్రహీతలు / తనఖాదారులు మరియు హామీదారులు తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొ॥గు॥ వాటితో బకాయిలు తిరిగి చెల్లించుటకు ఉమ్మడిగా మరియు విడివిడిగా చట్టప్రకారం బాధ్యులై ఉన్నారని గమనించగలరు.

8. తిరిగి చెల్లించే వరకు ఒక్కొక్క రుణ సదుపాయము కొరకు అంగీకరించిన విధంగా రేట్లు ప్లస్ 2% అపరాధ వడ్డీ మరియు వాయిదాల ప్రకారం వడ్డీ కొనసాగునని గమనించవలెను.

9. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (13) క్రింద ప్రాథమ్యపూర్వక ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై అమ్మకము, లీజు లేదా ఇతర విధముగా అనగా బదిలీ/అన్యాక్రాంతం / బదలాయింపులను నిషేధించడమైనది. కావున సదరు చట్టము లేదా రూల్స్‌లోని సదుపాయములపై అనుమతి/ఉల్లంఘించినచో సదరు చట్టములోని సెక్షన్ 29 క్రింద కారాగార శిక్ష మరియు/లేదా జరిమానాతో శిక్షార్హమైన నేరమవుతుంది.

10. క్రమ సంఖ్య 2 క్రింద పేర్కొన్న హామీదారులు సదరు రుణగ్రహీతల రుణాలకు వ్యక్తిగత హామీని ఇచ్చి ఉన్నారు. మీ వ్యక్తిగత హామీ ఆధారంగా బకాయిలను వసూలు చేయడానికి చట్టప్రకారం మీపై కూడా ఏకకాలంలో చర్యలు తీసుకునే హక్కు మాకు ఉన్నందున, మా డిమాండ్ మేరకు బకాయిలను చెల్లించేలా ఆ రుణగ్రహీతలపై ఒత్తిడి తీసుకురావాలని మేము మీకు సూచిస్తున్నాము.

11. అంతేగాక మిమ్ములందరిని కోరడమేమనగా నిర్ణీత సమయములోగా మీ ఖాతాను క్రమబద్ధీకరించుటలో /తిరిగి చెల్లించుటలో విఫలమైనచో ఆర్‌బిఐ సూచనల ప్రకారం బ్యాంకు వారు మిమ్ములను ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా వర్గీకరించి ఆర్‌బిఐ సూచనలను అనుసరించి వసూలు చేసుకొనుటకు బ్యాంకుకు గల అన్ని రికోర్సులను చేపట్టడంతోపాటు మీ పేరు, చిరునామా, విఫలమైన బకాయి వివరాలు మొ॥గు॥ వాటితో పాటు మీ ఫోటోలను దినపత్రికలలో ప్రచురించుటకు బ్యాంకు వారికి హక్కులు కలవు.

12. ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా మేము ఈ డిమాండ్ నోటీసు జారీ చేసినాము మరియు మీరు చెల్లించవలసిన మరియు బకాయిల మొత్తంకు సంబంధించి తదుపరి డిమాండ్ చేయుటకు మాకుగల హక్కులతో మరియు పైన తెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు మాకు గల ఏవైనా ఇతర హక్కులు పరిష్కారాలు రద్దయినట్లుగా భావించరాదని మేము మీకు తెలియజేయుచున్నాము.

13. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని ఆశిస్తూ మీ అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

తేదీ: 16.11.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

పరిశ్రమల్లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

500 మంది కార్మికులకు అవగాహన సదస్సు



మన తెలంగాణ/కొత్తూరు: కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు పరిశ్రమల్లో సోమవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలోని తీగాపూర్ గ్రామంలోని కమల ఫుడ్ కంపెనీ, సుప్రీమ్ పైప్, కరాచీ కంపెనీల్లో కొత్తూరు ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో ఈగల్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపట్టాయి. ఈ తనిఖీల సందర్భంగా ఆయా కంపెనీల ప్రాంగణాలతో పాటు వలస కార్మికులు నివసించే బ్యారక్‌లలో గంజాయి, ఇతర నిషేధిత మాదకద్రవ్యాలను అక్రమంగా నిల్వ ఉంచారా అనే కోణంలో డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయా పరిశ్రమల్లో పనిచేస్తున్న సుమారు 500 మంది వలస కార్మికులు, ఉద్యోగులకు పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ బి. నాగార్జున రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. రోజురోజుకూ పెరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చిన్నారుల రక్షణకు ఉద్దేశించిన పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత కోసం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు ప్రయాణికులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా నేరపూరిత కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, నేర రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థి మృతిపై అధికారుల నిర్లక్ష్యమే కారణం

వార్డెన్‌పై విచారణకు డిమాండ్



మన తెలంగాణ/షాద్‌నగర్: ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో ఉంటూ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి వడ్ల శ్రీకాంత్ చారి, ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి సభ్యుడు ఆకాష్ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపించారు. విద్యార్థి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి సమయంలో విద్యార్థులు హాస్టల్ నుంచి బయటకు వెళ్లి తిరుగుతున్నా సంబంధిత అధికారులు పర్యవేక్షించడం లేదని వారు ప్రశ్నించారు. రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో హాస్టల్ నుంచి క్యాటరింగ్ పనికి వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో విద్యార్థి మృతి చెందడం తీరని విషాదమని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి ఏఐఎస్ఎఫ్ తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, హాస్టళ్లను ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతున్నప్పటికీ షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ప్రభుత్వ హాస్టల్‌కు కూడా సొంత భవనం లేకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లు ప్రైవేట్ అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు సమయానికి హాస్టళ్లకు వస్తున్నారా లేదా పర్యవేక్షించేందుకు కనీసం వాచ్‌మెన్ కూడా లేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థి మృతితో అతడి తల్లిదండ్రులకు తీరని కడుపుకోత మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, అతడి తల్లికి తక్షణమే ప్రభుత్వపరంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. షాద్‌నగర్‌లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి హాస్టల్‌కు తప్పనిసరిగా వాచ్‌మెన్‌ను నియమించాలని కోరారు. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సంబంధిత హాస్టల్ వార్డెన్‌పై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండని విద్యార్థులను నిబంధనలకు విరుద్ధంగా ఫంక్షన్ హాళ్లు, క్యాటరింగ్ పనులకు తీసుకెళ్తున్న కాంట్రాక్టర్లపై విచారణ జరిపి, చట్ట ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చైల్డ్‌లైన్ 1098తో పాటు సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆకాష్ నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో షాద్‌నగర్ వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘ నాయకులు, ఎమ్మార్పీఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

TATA

రిజిస్టర్డ్ ఆఫీస్ : 11వ అంతస్తు, టవర్ ఎ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్ రావ్ కదమ్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి- 400013. CIN No.U67190MH2008PLC187552. సంప్రదించు నెం.:(022) 61827414, (022) 61827375.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 నందలి రూల్-8(1) ప్రకారం)

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకదారులు దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేసి సదరు రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ ఈ క్రింది సంతకదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకించి రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి డిమాండ్ నోటీసు తేదీ నుండి చెందవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ మరియు అపరాధ వడ్డీ, ఛార్జీలు, వ్యయములు మొదలగు వాటి క్రింద వర్తించును.

సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం	స్వాధీనత తేదీ
1	TCHHL083100 0100423660 & TCHIN083100 0100424360	శ్రీ శివ ఉదయ్ కుమార్ (రుణగ్రహీత), శ్రీమతి శివ సౌమ్య (సహ-రుణగ్రహీత)	తేదీ : 31.08.2026 నాటికి రూ.1,87,33,787/- (రూపాయలు ఒక కోటి ఎనభై ఏడు లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల ఎనభై ఏడు మాత్రమే)	16 నవంబర్, 2026

స్థిరాస్తుల వివరణ : ఉప్పల్ ఎస్ఆర్ఓ పరిధిలో మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద పీర్జాదిగూడ గ్రామం వద్ద గల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1260 చ.అ.లు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 1260 చ.అ.లు, 2వ అంతస్తులో ప్లింత్ ఏరియా 1260 చ.అ.లు కలిగియుండి 200 చ.గ.లు లేదా 167.2 చ.మీ.ల విస్తీర్ణం సర్వే నెం.లు : 10/1 & 10/2 మరియు 5లో ప్లాట్ నెం.62పై గ్రౌండ్ ఫ్లోర్, మొదటి, 2వ అంతస్తులు కలిగిన ఇం.నెం.10-1062/611 (పిటిఐఎన్ నెం.1198021218) గల గృహం యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.63, దక్షిణం : ప్లాట్ నెం.61, తూర్పు : 40' వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.57.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం	స్వాధీనత తేదీ
2	TCHIN0831000100152910, TCHHL0831000100144296, TCHIN0453000100225405, TCHIN0831000100231967, TCHHF0831000100232009 & TCHHL0831000100231241	శ్రీమతి పోలెపల్లి జానకి (రుణగ్రహీత), శ్రీ ఎస్. శాంతి భూషణ్ రావు (సహ-రుణగ్రహీత), సీడ్ సాఫ్ట్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సహ-రుణగ్రహీత)	తేదీ : 07-09-2026 నాటికి, రూ. 3,03,31,163/- (రూపాయలు మూడు కోట్ల మూడు లక్షల ముప్పై ఒక్క వేల నూట అరవై మూడు మాత్రమే)	16 నవంబర్, 2026

స్థిరాస్తుల వివరణ : రంగారెడ్డి జిల్లా, ఉప్పల్ మండలం, జీహెచ్ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ పరిధిలో, నాగోల్, స్నేహపురి కాలనీ వద్ద గల 176.08 చ.గ.లు లేదా 147.20 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెం.లు: 124, 128 భాగము మరియు 102/2 లలో ఓపెన్ ప్లాట్‌లోని ఇతర భాగము & ప్లాట్ నెం.58 భాగముపై గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులకు చెందిన ఇం.నెం.2-4-360 యావత్తు (ఆఫీస్ ప్లింత్ ఏరియా : 2435.92 చ.అ.లు అనగా గ్రౌండ్ ఫ్లోర్ 1217.96 చ.అ.లు మరియు మొదటి అంతస్తు : 1217.96 చ.అ.లు) సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.56 & సాయి రామారావు భూమి, దక్షిణం : ఓపెన్ ప్లాట్‌లోని దక్షిణ భాగము, తూర్పు : 30' వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.58 భాగము.

ఆస్తి షెడ్యూల్ - బి : ఉప్పల్ ఎస్ఆర్ఓ పరిధి, మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, ఉప్పల్ మండలం, హయత్‌నగర్ సర్కిల్ జీహెచ్ఎంసి పరిధిలో, నాగోల్, సాయిరామ్‌నగర్, బ్లాక్ నెం.3, వార్డు నెం.9లో గల 207 చ.గ.లు లేదా 173.05 చ.మీ.ల విస్తీర్ణం, సర్వే నెం.: 102/4లో ప్లాట్ నెం.లు : 1/ఏ & 1/బి భాగముపై ఇం.నెం.2-3-309/2 (పిటిఐఎన్-1030206028) యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.1/ఏ, దక్షిణం : 30' వెడల్పు రోడ్, తూర్పు : నాలా, పడమర : పారుగువారి ఇల్లు & బి. లక్ష్మారెడ్డి భూమి.

క్ర. సం.	రుణ ఖాతా నెం.	రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(లు) పేరు	డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం	స్వాధీనత తేదీ
3	TCHHL045300 0100384513 & TCHIN045300 0100386697	శ్రీ ఎం. రామలింగ రెడ్డి (రుణగ్రహీత) శ్రీమతి మరుది రమాదేవి (సహ-రుణగ్రహీత)	తేదీ: 03.09.2026 నాటికి మొత్తం రూ. 80,41,883/- (రూపాయలు ఎనభై లక్షల నలభై ఒక్క వేల ఎనిమిది వందల ఎనభై మూడు మాత్రమే)	13 నవంబర్, 2026

స్థిరాస్తుల వివరణ : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జీహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ క్రింద ఉప్పల్ కలాన్, ఉప్పల్ మండలం, కళ్యాణ్‌పురి కాలనీలో గల సర్వే నెం. 785 భాగంలో ప్లాట్ నెం.లు 191 & 192 పై నిర్మించిన 73.95 చ.గ.లు లేదా 61.85 చ.మీ.లు (622 చ.గ.లలో) విస్తీర్ణం భూమి అవిభాజ్యాలతో కలిపి 1904 చ.అ.లు (కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి) ప్లింత్ ఏరియా "మురారి హైట్స్" మొదటి అంతస్తులో ప్లాట్ నెం. 103 యావత్తు. మొత్తం భూమి సరిహద్దులు : ఉత్తరం: ప్లాట్ నెం.లు 186 & 187, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 193, పడమర: ప్లాట్ నెం. 189 & 190. మొదటి అంతస్తులో ప్లాట్ నెం. 103 కోసం సరిహద్దులు : ఉత్తరం: కారిడార్, ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ప్లాట్ నెం. 101 & 102, పడమర: ఖాళీ ప్రదేశం.

తేదీ : 17 నవంబర్, 2026 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తెలంగాణ టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

ఆటోను ఢీకొన్న టిప్పర్

యువకుడు మృతి, ఐదుగురికి గాయాలు

మన తెలంగాణ/దౌల్తాబాద్: వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం ఇందనూరు గేట్ సమీపంలో సోమవారం సాయంత్రం ఆటోను టిప్పర్ ఢీకొన్న ప్రమాదంలో సొండే శ్రీనివాస్ (మృతుడు) మృతి చెందగా, ఐదుగురు గాయపడ్డారు. దౌల్తాబాద్ మండలం గోకఫసల్‌వాద్‌కు చెందిన శ్రీనివాస్ తన ఆటోలో స్నేహితులు కుమ్మరి అంజి, కుమ్మరి వెంకటేష్, ఆంజనేయులు, లోకేష్, గోపాల్ తో కలిసి సి.ఎన్.జీ. గ్యాస్ కోసం రావల్‌పల్లి నుంచి సెడం వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన టిప్పర్ (KA 32 AC 4979) ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన లోకేష్, గోపాల్, ఆంజనేయులు, శ్రీనివాస్‌ను హైదరాబాద్ తరలిస్తుండగా శ్రీనివాస్ మృతి చెందాడు. వెంకటేష్, అంజికి స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాస్‌కు ఆరు నెలల క్రితమే వివాహమైంది.తండ్రి వెంకటప్ప ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

